# 'ఓ ప్రేమకథ'

## జయంతి వెంకటరమణ

ప్రేమ ప్రేమకోసం బతుకుతుంది.

ప్రేమించటంకోసం బతుకుతుంది.

ప్రేమిస్తూ బతుకుతుంది.

ఇదినిజం. ప్రేమకుకాలమానమేదీలేదు.

అందుకే వాళ్ళిద్దరూ నిజమైనప్రేమికులు.

ఆ సాయంత్రం అయిదుగంటల వేళ రేషన్‌కార్డుతో మాసిన గుడ్డసంచి కిరసనాయిలు డబ్బా ఒకచేతపట్టి అరిగిపోయిన చెప్పుల్లో చిరిగిన కాలరుగల పాతషర్టు పాత బడిన ఏనుగుకాళ్ళ పాంటు ధరించి చెమటతో తడిసిపోతూ రేషన్ షాపు క్యూలో చీమలబారులోని ఒకచీమలా కదులుతున్న అతను నవమన్మధుడు కంతుడు జయంతుడు కాకపోవచ్చు. కాని అతను రాజారావు సుమారు ఏడెనిమిదేళ్ళుగా ఆమె హృదయంలో తిష్టవేసి ప్రణయసామ్రాజ్యంలో ఏకఛత్రాధిపత్యాన్ని వహించిన అతన్ని ఆమె నా రాజా అనేది. ఆమె కంటికి అతను కోటి మన్మధులపాటి అతని మాటకు పరవశించిపోయేది. పాటకు పులకరించిపోయేది. అతను కనిపిస్తే మనసు పిచ్చిగంతులేసేది. అతడు కన పడనినాడు మనసులో మబ్బులు చేరేవి. సారీ! ఇంతకూ మీకామె పేరు చెప్పనేలేదు కదూ!? నిజమే చెప్పలేదు. ఆమె పేరు అపర్ణ.

ఇంతకీ చీమల బారులా ఉన్న రేషన్ క్యూలో అలసిపోయి నీరసించిపోయిన ముఖంలో కదులుతున్న రాజారావు ప్రేమకథని ఇప్పుడెందుకు తవ్వితెస్తున్నానని అడుగుతారుకదూ? తొందరపడకండి. ప్రేమకథని తవ్వితెస్తున్నది నేనుకాదు. ప్రేమకథను తవ్వితీసికుంటున్నది అపర్ణ ఆమె తాను చదువుకునే రోజులు గుర్తుకు తెచ్చుకుంటున్నది. తన యింటి వెనుక అందంగా ను ప్రక్క గదిలో అతను నిరుద్యోగిగా గడిపిన రోజులు గుర్తుకుతెచ్చుకుంటున్నది

- ఆ పేదవాడి ప్రేమలో ఉన్న మాధుర్యాన్ని అతని పాటల్లో, పలుకుల్లో ఉన్న తీయదనాన్ని గుర్తుకు తెచ్చుకుంటున్నది. అతని మాటలు నిరుద్యోగిగా అతని నిట్టూర్పులు అతని ఓదార్పులు గుర్తుకు తెచ్చుకుంటున్నది. పైసా ఆర్జన లేనివాడికి ప్రేమకావలసి వచ్చిందా? అని తండ్రి ఈసడించడం, ఆ మర్నాడే అతను ఉద్యోగంకోసం వెళ్ళిపోవటం వెళ్ళిపోగానే, ఏడ్చి మొత్తుకుంటున్నా వినకుండ తండ్రి పెళ్ళిచేసేయటం గుర్తుకు తెచ్చుకుంటున్నది అపర్ణ. పెళ్ళయిన ఆరు నెలలకే ఉద్యోగిగా తిరిగిరావటం. కన్నీళ్ళను గుండెలో దాచుకుని వెళ్ళిపోయిన ఉదంత చెల్లెలు మాలతి చెప్పటం గుర్తుకు తెచ్చుకుంటున్నది అపర్ణ.

అలా గతాన్ని త్రవ్వుకుంటున్న అపర్ణ ఎక్కడో లేదు. అకస్మాత్తుగా గతం గుర్తుకు తెచ్చుకోవటానికి కారణం లేకపోలేదు. ఆమె బస్సులో వస్తూ రాజారావుని చూసింది. తలవంచుకుని బరువుగా అడుగులేస్తూకదలే అతను, బస్సుస్టాండును అంటుకుని తిరిగి అక్కడికొచ్చేసరికి అక్కడ ఆ క్యూలో ఉంటాడని ఆమె అనుకోలేదు.

ఆమె ఎక్కడోలేదు.

అతనూ ఎక్కడోలేదు.

జాగ్రత్తగా చూడండి.

రేషన్‌షాపు ముందున్న వంపులు తిరిగిన క్యూకి సుమారుగా ముప్పయి అడుగుల దూరంలో రోడ్డుకట్టుప్రక్క కాఫీహోటలు ముందాగి ఉన్న నాప్రైవేట్ బస్ కనిపిస్తోంది కదూ. ఆ బస్సులో కిటికీ దగ్గరనే కూర్చుని జడలో జారిపోతున్న మల్లెలు పట్టించుకోకుండ. తదేకంగా ఆత్రుతతో ఆరాధనతో చూసే విశాలమైన ఆ కాటుక కళ్ళు ఆకళ్ళలో ఆనందం బస్సులోంచి క్రిందికి దూకేయాలన్న కాంక్ష ఏదో అసహాయత మీకు కనపడటంలేదు! క్యూలో ఉన్న రాజారావు తనవైపు చూసే క్షణం కొసం ఎదురుచూసే ఆ కలువకళ్ళు మీకు కనిపించలేదు! ఆమె వండి ఆకలున కంటే వండి అపర్ణ. ఆమె తన పసిమివన్నె చేతులతో అతని పిలిచే ప్రయత్నంతో ఎవరూ చూడకుండ తన పొడవైన వ్రేళ్ళను గాలిలో కదల్చటం అతను చూడలేక పోతున్నందుకు ఆమె బరువుగా నిట్టూర్చడం మీ దృష్టికందలేదూ?

చూశారు కదా! ఆమె కండక్టర్ని ఏదో అడుగుతోంది - ఇకకథ నడవనీండి. "కండక్టర్‌గారు! ఈ బస్సు ఇక్కడ ఎంతసేపుంటుందండి!" "ఓ పదిహేను నిముషాలుంటుందమ్మా! కాఫీ టిఫిన్ కావాలంటే కిందికి దిగిరండమ్మా!" అన్నాడు కండక్టరు.


ఆమె ఆత్రంగా రేషన్‌షాపు వైపు చూసింది. క్యూలో రాజారావు ఒక అంగుళం కదిలాడు! ఈ క్యూలోంచి రాజా ఈ పదిహేను నిముషాల్లో బయటపడగలడా? ఈ పదిహేనునిముషాల్లో ఒక్కసారైనా తలెత్తి కనులెత్తి చూడగలడా! అతని చూపుకి తాను నోచుకుంటుందా! బస్సు బయటదేరేలోగా ఒక్కసారితన్ను చూసి పరుగున వచ్చి అపర్ణా అని అప్పట్లా తియ్యగా అతను పిలవటం తాను వినగలదా? అని ఆలోచనలతో సతమతమవుతూ అసహనంగా క్యూవేపు చూసింది. రాజారావు జేబులోంచి డబ్బుతీసి లెక్కపెట్టుకుంటున్నాడు.

అపర్ణ బస్సును కలయచూసింది.

ఇద్దరు ముగ్గురు తప్ప అందరూ క్రిందకిదిగారు

'నేనే బస్సుదిగిపోతేనో!' ఆలోచనవచ్చింది అపర్ణకి 'అవును నేనే బస్సు దిగి రాజా ఎదుట పడితే...నిజమే, కాని ఎలా! అంతమంది జనంలో పద్మ వ్యూహంలో ఉన్నరాజాను పిలవటం ఎలా? పోనీ బస్సు దిగి ఈ రోజుకి ప్రయాణం ఆపుచేసికుని





రాజాను ఒక్కసారికలిసి అతనిం కి వెళ్లి అతని భార్యా పిల్లల్ని చూచివస్తే !

"ఎవరమ్మా నీవు......నీకు వ ఆయ నకు ఉన్నసంబంధం ఏమిటి?... హమం టే ఏలాంటి స్నేహం...మగ ఆడ స్నేహ మేమిటి!...నీకు మొగుడులేడా?.... లులేరా ..సంసారంలేదా?...ఇలా పరాయి మగ వెంట పడటానికి నీకు సిగ్గులేదు"....అని రా భార్య అడిగితే.

"ఇప్పుడు రాజా నాకేం కా పోయినా ఒకప్పుడు నాసర్వస్వం అతనే న మ్మ" అని మనసులోని మాటను చెప్పగలదా

మొగుడు, పిల్లలు. సంసా ం లేక కాదమ్మా! ఆప్యాయత పంచియిచ్చే కమంచి సహృదయంకోసమమ్మా వచ్చింది. హంలో ఉన్నతీయదనం, ఆ ఆర్ద్రిత ఆర్ద నిదమ్మ అనితావంటే, ఆప్యాయత స్నేహ ఆర్ద్రత ఆమెకు అ మవు తాయా! తన తల్లిదండ్రు లకే అర్ధంకా ని విషయాలు ఓ సామాన్య గృహి ణికి అర్ధమ వుతాయా?.

అమ్మా ! బిస్కట్లే ...అమ్మా ! మూడేళ్ళ పిల్లవాడు భుజంపట్టుకుని కుది పాడు. క్యూ లో తిరుగుతున్న రాజారావు వైపే చూస్తున్న అపర్ణ కొడుకు వైపు తిరిగింది. జర్మన్ సి ్వర్ వెడల్పు పళ్ళంలో బిస్కట్ల పేకట్లను ంత రులుగా పేర్చుకుని బస్సులో అటు ఇట అరుస్తూ తిరుగుతున్నఆసామి పిల్లాడు ారంచేయటం చూచి అక్కడే పెద్దగా బి కట్లు పాలబిస్కట్లు గ్లా కోజ్ బిస్కట్లు ంటూ అరవసాగాడు.

"కొ టావే నాన్న!" అంటూ తన గుప్పెటల ఉన్న చిన్న మనీ పర్సు తెరచి బిస్కట్ ాకెట్ కి రెండు రూపాయలనోటు తీసి యిచ్చి మిగిలిన దెంతో! అని చూచింది. అందులో అయిదు రూపాయల నోటొకటి ఒకరూపాయి నోటొకటి. పావలా బిళ్ల ఉన్నాయి. నెలచివరిరోజుల్లో తల్లికి సీరియ స్ అని టెలిగ్రాము. ఎక్కడోఅప్పు పుట్టించి బస్సెక్కించి కాంప్లెక్స్‌కు దగ్గరేగా మీ వాళ్ల యిల్లు. రూపాయి, రూపాయిన్నర కన్న రిక్షా ఎక్కావవదు. డబ్బు జాగ్రత్త. వెళ్ళి నవెం టనే మీ అమ్మగారికెలా ఉందో ఉత్తరం వ్రాయి. సెలవు చూచుకుని నేవ స్తా అన్న భర్త మాటలు వెంటనే ఆమె చెవుల్లో గింగు రుమన్నాయి.

బిస్కట్ పేకెట్ అందుకుంటూ" ఇక్క డ నుండి విశాఖపట్నం బస్సు టిక్కెట్ ఎంతుంటుంది బాబూ?" అని అడిగింది.

ఇది వైజాగ్ పోయే బస్సే కదండీ" అన్నాడు చిల్లర ఇస్తూ. "నిజమేకాని అడుగు తున్నా చెప్పు. మళ్ళా బస్సెన్ని గంటల కుంది?"

"పదో పన్నెండో ఉంటాది. టిక్కట్టు రాసినాక కండక్టరుడబ్బు వాపసుఇ వ్వడు. ఇప్పుడిక్కడ మీరు దిగినారంటే నైట్ఏడు న్నరకి గాని ఎక్స్‌ప్రెస్ బస్సు లేదు. పాసిం జరు బస్సులు దార్లో ఎక్కడో కాళ్ళు జాపేసి కూకుండి పోతాయి". అపర్ణ మనసును చది వేసినట్టు చెప్పేసి హుటాహుటీగా తన పని మీద వెళ్ల పోయాడు ఆ ఆసామి.

"ఆరు ఏడు రూపాయిలు పర్సులో ఉన్న భాగ్యానికి ఇక్కడదిగి రాజాను చూచి ఇంకే బస్సులో వెళ్దామనుకున్నాను. ఎంత తెలివి? తొందరపడి దిగాను కాదు" అనివిచా రపడుతూ క్యూ వంక చూచింది అపర్ణ.

కాఫీ టిఫిన్లకి వెళ్ళినవాళ్ళు ఒక్కొ క్కరే ఇవతల పడుతున్నారు. బస్సు బయ లు దేరి పోతుందేమోనన్న ఆరాటం మొద లైంది అపర్ణలో.

ఎనిమిది సంవత్సరాల తరువాత ఇంత అకస్మాత్తుగా చూశాను రాజాని . ఇన్నాళ్ల తరువాత అతని గొంతు మళ్ళా వినాలి. అప ర్ణా అని అతను పి లుస్తుంటే ఒక్కసారి వినాలి. ఎలా! ఎలా!! ఎలా!!!

"కాఫీ కావాలమ్మా ...కావాలమ్మా " అడిగాడు అపర్ణని.

అపర్ణ తలతిప్పి చూసింది. ఆమెలో

ఆలోచన తళుక్కుమంది. "నాకు కాఫీ ...టీ ...వద్దు...కావి నేను రూపాయిస్తాను...ఒకపని చేసిపెడతావా బాబు!" అంది అర్థించే గొంతుకతో అపర్ణ.

"ఏంటమ్మగారు" "అదిగో ఆరేషన్‌షాపు ముందు క్యూలో జనం నిలబడి ఉన్నారు. కనపడుతున్నారు కదూ? అందులో నీలం గీతల చొక్కా ఆయన కనపడుతున్నాడు కదా !...చెమట తుడుచుకోటంలేదూ ఆయనే ...ఆయన్ని బస్సులో అమ్మగారు పిలుస్తున్నారని ఒక్కసారి వెళ్ళిచెప్తావు నీకు పుణ్యముంటుంది." "వాడు బుర్ర గోక్కుని" నువ్వెళ్ళి పిలవకూడదా అమ్మగారూ!" అన్నాడు.

అంతమంది మగాళ్ళ ముందుకి నేనెలా వెళ్ళి పిలిచేది చెప్పు ...ఒక్కసారి వెళ్ళి ఆ బాబును పిలవ్వూ అంది అపర్ణ.

"ఏటో నమ్మా ! నాకేటి తెల్దు అంటూ పోబోయాడు. "అలా అనక బాబు! అదిగో ఆనీలం గీతల చొక్కా ఆయనే ...అతన్నే రమ్మన్నానని చెప్పు...ఇదిగో రూపాయి...అదిగో కండక్టరుకూడా వచ్చేస్తున్నాడు...మా బాబువికదూ...నీకు పుణ్యముంటుంది " బ్రతిమాలుకుంటూ వాడిచేతిలో రూపాయి పెట్టింది.

కండక్టరు రావటంచూసి ఒక్కొక్కరు బస్సులోకి రాసాగారు. అపర్ణలో ఆరాటం ఎక్కువైంది. ఆందోళనతో క్యూవేపు చూసింది.

కుర్రాడు పరుగు పరుగున వెళ్ళాడు. వాడు సరాసరి రాజారావు దగ్గరి కెళ్ళాడు. రాజారావుతో చెప్తూ బస్సును చూపాడు. రాజారావు తలతిప్పి బస్సు వేపు కుర్రాడు చెప్పిన వేపే చూశాడు.

అపర్ణ అతనికేసి ఆశగా చూచింది. ఆమె ముఖం వికసించింది.

రాజారావు ఆ కలువ కళ్ళను గుర్తుపట్టాడు. ధనువులా వంగిన ఆమె కనుబొమల గుర్తుపట్టాడు. పొడవైన అందమైన ఆమె నాసికను గుర్తుపట్టాడు.

అపర్ణా"అతని హృదయం ఆనందంతో కేరింతలు కొట్టింది.ఆమె సామీప్యానికి పరుగెత్తబోయింది. "ఆయమ్మగారు ఓసారి రమ్మంటన్నారు" అన్నాడు కుర్రాడు , ఖాళీ గ్లాసుల కోసం బస్సువేపు పరుగెత్తిపోతూ. "ఇదో వస్తున్నాను" అంటూ ముందుకు పరుగెత్తబోయాడు రాజారావు చేతిలో ఉన్నరేషన్ కార్డు పంచదార సంచీ కిరసనాయిలు డబ్బా కనిపించాయి. ముందు వెనుకున్నజనాన్ని చూసాడు. ఇంతవరకు వెనుకనున్నవాళ్ళు ముందువాళ్ళని ముందుకి పక్కలకి నెట్టి ప్రయత్నాలు అతను గమనించక పోలేదు. ఇంతలో ఖాళీ పీసాలు డబ్బాలు గుర్తుకొచ్చాయి. వెనుకకు తిరిగి" బాబూ కాస్త నా జాగా కనిపెట్టి చూస్తారా! వచ్చేస్తా ఓ అయిదు క్షణాల్లో" అని వెనుకనున్నాయని అర్థించాడు. క్యూ వదలటం ప్రమాదకరం అని అతనికి తెలుసు.

మీరు వెళ్తే వెళ్ళండిగాని మీ జాగా కనిపెట్టుకు కూచోలేనండి. ఆముందున్న మా పక్కింటి అబ్బాయికి నాకార్డూయిచ్చాను. రేషన్‌షాపతను రెండు కార్డులూ రాయటానికి అభ్యంతరం పెట్టకపోతే నే వెళ్ళిపోతాను. ఫ్యాక్టరీ ఆఫీసుకెళ్ళాలి. నిన్నరాత్రంతా ఇవ్వాళంతా కరంటులేదు. వెళ్తే వెళ్ళండి. మీ యిష్టం ..". అన్నాడాయన బాధలు వాళ్ళా ఉన్నాయన్నట్టు.

డ్రైవర్ హారన్ మ్రోగించాడు.

అపర్ణ రాజారావు వైపు ఆందోళనగా చూస్తోంది.

రాజారావులో కంగారెక్కువైంది. "మీ కార్డుఅయిపోయినా కొన్నిక్షణాలు నాజాగాలో ఉండండి ప్లీజ్!"బతిమాలు కున్నాడు. ముందో అడుగు వెనుకో అడుగు వేసి. "మీరుండి వచ్చేంత వరకు నేనెక్కడుండ గలను. క్యూలోకిమళ్ళీ మిమ్మల్నిరానివ్వరు. మీకు తెలీదు. రేపు, ఎల్లుండి షాపుకి సెలవు తెలీదా?"

డ్రైవరు మళ్ళీ హారన్ మ్రోగించాడు.

అపర్ణ కంగారుగా రాజారావు వైపు చూసి ఒక్కసారి రాలేవు అన్నట్టు.

రాజారావు బస్సువేపు చూస్తూ "అపర్ణా బస్సుదిగి పో!" గట్టిగా అరవాలనుకున్నాడు. అతను క్యూవిడిచి పోలేడు. అది ఆమెకు తెలీదు. "రాజా!" అపర్ణ తలను కిటికీ లోంచి చూస్తూ అరచి పిలిచి ...యింది. ఆమె బస్సుదిగి రాలేదు. అది అతనికి తెలియదు.

అపర్ణా బస్సుదిగి పో " గట్టిగా అరిచాడు. పరిసరాల పట్టించుకోకుండ.

కండక్టర్ రైట్ అన్నాడు. బస్సు కదిలింది.

కదులుతున్నబస్సువేపుపిచ్చిగాచూస్తూ అపర్ణా! అంటూ గట్టిగా అరిచాడు చేయి ఊపుతూ.

అపర్ణ నిశ్చేష్టురాలై చూచింది. పరుగెత్తమని చెయ్యూపింది.

ఎవరో ముందునుండి వెనక్కి తోశారు రాజారావుని.

బస్సు వేగం పుంజుకుంది. అపర్ణ చెయ్యూపుతూనే ఉంది. నిలదొక్కుకుంటున్న రాజారావు కళ్ళలో నీళ్ళు నిండాయి.

అపర్ణ తనకెందుకు దూరమైందో అర్థమైందతనికి.

కాదు. ఏది, తనను దూరం చేసిందో చేస్తోందో అర్థమైందతనికి. కళ్ళలో నీళ్ళు తొలగించుకుంటూ తలెత్తి చూసేసరికి బస్సు ఎప్పుడో కనుమరుగైంది.

